# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

నెం.ఇ1/684[01]/16-ZWS[V]

వర్క్స్ మేనేజరువారి కార్యాలయం,
జోనల్ వర్క్ షాపు, విజయవాడ
తేది.28.06.2016

## ప్రకటన

APSRTC **జోనల్ వర్క్ షాపులో షెడ్యూల్ కులముల(SC)** వారికి రెగ్యులర్ ప్రాతిపదికపై ఆర్టిజాన్స్ ఖాళీలు భర్తీ చేయడానికి ధరఖాస్తులు కోరబడుచున్నవి.

**ఉద్యోగాల సంఖ్య : 1. ఎలక్ట్రిషియన్(AC/DC) - 01**
**2. కోచ్ బిల్డర్ - 01**

1. పైన తెలిపిన ఉద్యోగాలకు మహిళలు అర్హులు కారు.
2. **అర్హతలు**: సంబంధిత ట్రేడ్ తో ITI (ఎలక్ట్రిషియన్ - Electrician with wiremen competency certificate Issued by Electricity Department) కోచ్ బిల్డర్ - Sheet Metal ) లేదా తత్సమానమైన అర్హత కలిగి ఉండవలెను.
3. **వయస్సు** : 01.07.2016 నాటికి 18 సంవత్సరములు వయస్సు కన్నా ఎక్కువ మరియు 35 సంవత్సరముల కన్నా తక్కువ ఉండాలి.
4. స్థానిక అభ్యర్ధులు ఇప్పటి వరకు గత 7 సంవత్సరముల కాలానికి తక్కువ కాకుండా తప్పని సరిగా స్థానిక ప్రాంతానికి చెందినవారై ఉండాలి.
5. **వేతనము** : ప్రస్తుతము అమలులో వున్న వేతనములు ప్రకారము చెల్లించబడును.

**ధరఖాస్తుల అమ్మకముల వివరములు:**

ఎ. ది. 08.07.2016 నుండి 25.07.2016 వరకు పై ఉద్యోగాలకు ధరఖాస్తు ఫారములు వర్క్స్ మేనేజరువారి కార్యాలయం, జోనల్ వర్క్ షాపు, విద్యాధరపురం, విజయవాడ నందు అన్ని పనిదినములలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 17.00 గంటల వరకు అమ్మబడును. అభ్యర్ధులు రూ.100/- చెల్లించి నిర్ణీతమైన ధరఖాస్తు ఫారములు పొందవచ్చును.

బి. ఎంప్లాయి మెంటు ఎక్స్ఛేంజ్ ల వద్ద తమ పేర్లను నమోదు చేసుకొనివుండి సదరు ఎంప్లాయి మెంటు ఎక్స్ఛేంజ్ ల ద్వారా ఈ ఉద్యోగాలకు స్పాన్సర్ చేయబడిన వారు కూడా రూ.100/- లు (వంద రూపాయలు) చెల్లించి ధరఖాస్తులను కొనుగోలు చేసి అవసరమైన అన్ని సర్టిఫికెట్ ప్రతులను జతపర్చి ధరఖాస్తు చేయవలెను.

సి. బయట ఏజన్సీల నుండి కొనుగోలు చేసిన లేదా జిరాక్స్ తీసిన ధరఖాస్తులు అంగీకరించబడవు.

డి. ఒక అభ్యర్ధి ఒక ధరఖాస్తు కంటే ఎక్కువ దాఖలు చేయరాదు.

6. **ధరఖాస్తు దాఖలు చేయుటకు ఆఖరు తేది**: ది. 25.07.2016 సాయంత్రము 05.00 గంటల లోపు మాత్రమే. పూర్తి చేయబడిన ధరఖాస్తులను వర్క్స్ మేనేజరువారి కార్యాలయం, జోనల్ వర్క్ షాపు, విద్యాధరపురం, విజయవాడ నందు దాఖలు చేయాలి.

[contd...2]

7. ధరఖాస్తుతో పాటు జత చేయవలసిన సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు:

ఎ. విద్యార్హతలు మరియు వయస్సు సర్టిఫికెట్ (ఉన్న ఎడల)

బి. కులధృవీకరణ పత్రము సర్టిఫికెట్ లేదా ఆరు నెలల లోపు సంబంధిత రెవిన్యూ అధికారి (యం.ఆర్.ఒ/ ఆర్.డి.ఒ) చే జారీ చేయబడినది తప్పనిసరిగా జతపరచవలెను.

సి. ఇటీవల తీసిన రెండు (2) పాస్ పోర్టు సైజు ఫోటోలు.

డి. 20 x 10 సెం.మీ. సైజు గల రెండు (2) స్వంత చిరునామా కవర్లు.

ఇ. ఇప్పటి వరకు గత 7 సం.లకు తగ్గని కాలానికి సంబంధించిన నివాస ధృవీకరణ పత్రము ( (యం.ఆర్.ఒ/ ఆర్.డి.ఒ) చే జారీ చేయబడినవి.

గమనిక: పై డాక్యుమెంట్లో / సర్టిఫికెట్ల ధృవీకరించిన జిరాక్స్ కాపీలను మాత్రమే ధరఖాస్తుతో జతపరచవలెను. ఒరిజినల్ డాక్యుమెంట్స్ / సర్టిఫికెట్స్ ఇంటర్వ్యూ సమయమున తప్పక చూపవలెను.

8. జనరల్:

ఎ. ఎంపికైన అభ్యర్థులకు ఎ.పి.యస్.ఆర్.టి.సి చే నిర్ధేశించబడిన మెడికల్ ఫిట్ నెస్ పరీక్ష చేయబడును. అభ్యర్థులు తమ స్వంత ఖర్చులపై శిక్షణకు హాజరవ్వాలి.

బి. ఎంపికైన అభ్యర్థులు సంస్థ నందు విజయవాడా జోన్ లో ఎక్కడైనా పని చేయుటకు సంసిద్ధులై ఉండాలి.

సి. ఏదైనా స్పష్టీకరణకు వర్క్స్ మేనేజరువారి కార్యాలయం, జోనల్ వర్క్ షాపు, విద్యాధరపురం, విజయవాడ నందు సంప్రదించగలరు.

డి. ఏ కారణములు తెలుపకుండా ఏ దశలో నైనా ప్రకటన / నియామక ప్రక్రియను రద్దు చేయు హక్కు కార్పొరేషన్ కు కలదు.

కె. షర్మిల రెడ్డి

**వర్క్స్ మేనేజరు,**

**ఎ.పి.యస్.ఆర్.టి.సి,**

**జోనల్ వర్క్ షాపు, విజయవాడ.**

దీని నకలు : ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్/విజయవాడ జోన్ వారి నోటీసు బోర్డు నందు ప్రదర్శించుట కొరకు పంపడమైనది.

దీని నకలు : రీజనల్ మేనేజర్(కృష్ణా)/విజయవాడ వారి నోటీసు బోర్డు నందు ప్రదర్శించుట కొరకు పంపడమైనది.

దీని నకలు : వర్క్స్ మేనేజరువారి కార్యాలయం, జోనల్ వర్క్ షాపు, విద్యాధరపురం, విజయవాడ వారి నోటీసు బోర్డు నందు ప్రదర్శించడమైనది

దీని నకలు : అసిస్టెంట్ మెకానికల్ ఇంజనేర్(టి ఆర్ ఎస్)/విజయవాడ వారి నోటీసు బోర్డు నందు ప్రదర్శించుట కొరకు పంపడమైనది